ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారని, దానికి గుర్తుగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, పోలీసులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్ రూరల్: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, భరత్ చందర్ రెడ్డి


తొర్రూరు: ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న ఆర్డీఓ నర్సింగరావు, అధికారులు


మరిపెడ: పీఏసీఎస్‌లో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ యాదగిరి రెడ్డి


కొత్తగూడ: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ రమాదేవి


బయ్యారం: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ పద్మ


పెద్దవంగర: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ మహేందర్


గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో..


నర్సింహులపేట: జెండా ఎగురవేస్తున్న ఎస్సై


కేసముద్రం: తహసీల్దార్ కార్యాలయంలో..


డోర్నకల్: తహసీల్దార్ కార్యాలయంలో..


చిన్నగూడూరు జీపీ ఆవరణలో..


కురవి ఎంపీడీఓ కార్యాలయంలో..


నెల్లికుదురు: పోలీస్‌స్టేషన్‌లో..


దంతాలపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..

క్లుప్తంగా

ఎమ్మెల్యేకు వినతి



మహబూబాబాద్ అర్బన్: విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి బెసిక్ పే మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ఎస్ఎస్ఏ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న కోరారు. కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్‌కు ఎస్ఎస్ఏ ఉద్యోగులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు రమేశ్, రాజశ్రీ, హసీనా, జ్యోతి పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతా దినోత్సవం



నెహ్రూసెంటర్: సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, బానోత్ రవికుమార్ పాల్గొన్నారు.

రూ.50వేల ఆర్థికసాయం



కురవి: మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన పుష్ప ఇల్లు ఇటీవల వరదలో మునిగిపోయింది. దీంతో చిన్ననాటి స్నేహితులందరూ కలిసి పుష్పకు రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు.

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారంలో సీఆర్‌పీగా విధులు నిర్వహిస్తున్న కవితకు మంగళవారం ఉపాధ్యాయులు ఆర్థికసాయం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆమె ఉంటున్న ఇంట్లోకి వరద నీరు చేరి నష్టం వాటిల్లింది. దీంతో టీఎస్ యూటీఎఫ్, ఆధ్వర్యంలో రూ.10వేలు, పెద్దముప్పారం హైస్కూల్ ఉపాధ్యాయులు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీదేవి, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నాగమల్లయ్య, మండల అధ్యక్షుడు కొండ యాకన్న పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు సరికాదు

తొర్రూరు: అంబేడ్కర్ సచివాలయంలో ఒక పార్టీకి చెందిన రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడం సరికాదని మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు సోమేశ్వర్‌రావు, రామిని శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దవంగర: రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఉప్పరగూడెం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు రామచంద్రయ్య శర్మ, శ్రీరాం సంజయ్ పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి అనే వ్యక్తి సోమవారం రాత్రి కారు నడుపుకుంటూ, కేసముద్రంస్టేషన్ వైపునకు వస్తున్నాడు. ఈక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో కారు దెబ్బతినడంతోపాటు, డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించారు.

వృథాగా పోతున్న నీళ్లు



కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గల చెరువుకు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గండి పడిన విషయం తెలిసిందే. ఈమేరకు మత్తడి పక్కన చెరువుకట్ట తెగిపోవడంతో తాత్కాలికంగా మరమ్మతు చేశారు. అయితే గండి పడిన చోట వేసిన ఇసుక బస్తాలపై నుంచి చెరువులోని నీరంతా వృథాగా పోతుందని గ్రామస్తులు వాపోతున్నారు. శాశ్వత మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

ప్రాణం తీసిన చేపల వల


ఉపేందర్(ఫైల్)

కురవి: కుటుంబానికి ఆధారమైన వృత్తి శాపమైంది.. చేపల వలలో చిక్కుకుని ప్రమాదవశాత్తు మత్స్యకార్మికుడు ఎల్లబోయిన ఉపేందర్(39) మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని రాజోలు గ్రామంలో జరిగింది. ఎస్సై గంగ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎల్లబోయిన ఉపేందర్ గ్రామంలోని దామెర చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. వలతో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు కాళ్లకు వల చుట్టుకుని నీళ్ల నుంచి బయటకు రాలేక చెరువులోనే మృతి చెందాడు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మృతుడికి కుమారులు యశ్వంత్, ప్రభుచరణ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

కురవి: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన కురవి శివారులోని పెట్రోల్‌బంక్ వద్ద 365 జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మహబూబాబాద్‌కు చెందిన గద్దోజు రమేష్‌చారి అనే వ్యక్తి తన ద్విచక్రవాహనంపై మరిపెడ మండలం తానంచర్లలోని తన బంధువుల దశదిన కర్మకు వెళ్లాడు. అనంతరం కురవి వైపు వస్తుండగా పెట్రోల్ బంక్‌వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో తీవ్రగాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనచోదకులు అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అపస్మారక స్థితిలో కిందపడి ఉన్న రమేష్‌చారిని అంబులెన్స్ సిబ్బంది నరేష్, సత్యంలు మహబూబాబాద్‌లోని జనరల్ ఆస్పత్రికి తరలించారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: బైకు ఢీకొనడంతో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన మహేష్ ద్విచక్రవాహనంపై అత్తగారింటికి వెళ్తున్నాడు. బొడ్లాడ క్రాస్ రోడ్డు వద్ద మెరువనారు మూటతో వస్తున్న ద్విచక్రవాహనం వెనక నుంచి మహేష్ బైక్‌ను తాకి వెళ్లింది. దీంతో మహేష్ బైక్ అదుపుతప్పి పడిపోయింది. కానిస్టేబుల్ శంకర్ విషయం తెలుసుకొని తీవ్రగాయాలైన మహేష్‌ను వెంటనే తొర్రూరు ఆస్పత్రికి తరలించారు.

పల్లెలను పచ్చదనంతో తీర్చిదిద్దాలి


తొర్రూరు రూరల్: మొక్క నాటుతున్న అధికారులు

తొర్రూరు రూరల్: పల్లెల్లో మొక్కలు నాటుతూ పచ్చదనంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ నర్సింగారావు కోరారు. మండలంలోని నాంచారీమడూరు గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీఓ పూర్ణచందర్, కార్యదర్శి బానోతు సతీష్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంపీడీఓ రామారావు అన్నారు. 'స్వచ్ఛతా హీ సేవ'లో భాగంగా మొక్కలు నాటారు.

గార్ల: గార్లలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో ఎంపీడీఓ మంగమ్మ పంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులు నిర్వహించి మొక్కలు నాటారు.

గొప్ప సంఘ సంస్కర్త 'పెరియార్'


గూడూరు: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

గూడూరు/మహబూబాబాద్ అర్బన్: సంఘ సంస్కర్త పెరియార్ రామస్వామి జయంతిని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొప్ప సంఘ సంస్కర్త పెరియార్ రామస్వామి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య, మోకాళ్ల వెంకన్న, మేడ వసంత, చుంచ బాలయ్య, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు


దంతాలపల్లి: కేక్ కట్ చేస్తున్న నాయకులు

కురవి: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని, ప్రధాని నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పెంటయ్య, రమేష్, వెంకటేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: కారణజన్ముడు ప్రధాని మోదీ అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న అన్నారు. మంగళవారం మోదీ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని పెద్దముప్పారం గ్రామంలోని అమ్మ ఒడి అనాథ ఆశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని భరత్, ప్రధాన కార్యదర్శులు కొమ్ము శోభన్, పాలిశెట్టి ప్రవీణ్ పాల్గొన్నారు.

విరాట్ విశ్వకర్మకు ఘన నివాళి


మహబూబాబాద్ అర్బన్: విశ్వకర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారి, విశ్వకర్మలు


డోర్నకల్: జెండా ఎగురవేస్తున్న సంఘం నాయకులు


మహబూబాబాద్ రూరల్‌లో..


తొర్రూరు: వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో..

సాక్షి నెట్‌వర్క్: విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో జిల్లా అధికారి బి.నర్సింహస్వామి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను సృష్టించారన్నారు. విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

ముమ్మాటికీ విద్రోహ దినమే


నెహ్రూసెంటర్: అమరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


తొర్రూరు రూరల్: గుర్తూరులో నివాళులర్పిస్తున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న గుజ్జు దేవేందర్

నెహ్రూసెంటర్: తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే హక్కుల బీజేపీకి లేదని రైతాంగ సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపాలకు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, వెంకన్న, సాంబలక్ష్మీ పాల్గొన్నారు. తెలంగాణ ప్రాంతంలో భూములు సాధించుకొని హక్కులు అనుభవిస్తున్న ప్రజలను భారత సైన్యం, రజాకార్లు కలిసి చంపిన సెప్టెంబర్ పీడిత ప్రజలకు విద్రోహమేనని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.

మహబూబాబాద్ అర్బన్: సెప్టెంబర్ 17 తెలంగాణ విలీనం, విమోచన కాదని, ముమ్మాటికి విద్రోహ దినమే అని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ పోలో పేరుతో నిజాంతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని తెలంగాణ ప్రాంతంలో ఉన్న కమ్యూనిస్టులను ఊచకోత కోశారన్నారు. కార్యక్రమంలో విజయ్, మౌనిక, నందిని, లిఖిత, ఇమామ్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే అని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం (బి) గ్రామంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించి గుజ్జు దేవేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు హరీశ్, అలకుంట్ల ఏల్లయ్య, విమల పాల్గొన్నారు.

దంతాలపల్లి: సెప్టెంబర్ 17న తెలంగాణకు ముమ్మాటికీ విద్రోహ దినమేనని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న అన్నారు. కార్యక్రమంలో నాయకులు హరీశ్, ఉపేంద్ర, నాగన్న పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలు వీర తెలంగాణ రైతంగా సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు.

నెల్లికుదురు: నిరుపేద ప్రజలు అభివృద్ధి చెందడమే సాయుధ పోరాటాల లక్ష్యమని, అది పోరాటాలతోనే సాధ్యమని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు అన్నారు.

తొర్రూరు రూరల్: భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన రైతాంగ పోరాటంలో పాల్గొన్న కమ్యూనిస్టులే తెలంగాణకు నిజమైన వారసులని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు యాకుబ్, దర్గయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

బయ్యారం: సెప్టెంబర్ 17 విమోచనదినం కాదని విద్రోహదినం అని మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రత్యేక పూజలు

దంతాలపల్లి: ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ అన్నారు. మండలకేంద్రంలో దుబ్బగూడెం బజారులో ఉన్న గణపతి విగ్రహం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనాథ పిల్లలకు చేయూత

కురవి: మండలంలోని నేరడ శివారు చంద్రుతండాకు చెందిన అనాథ పిల్లలకు కురవికి చెందిన యూ ట్యూబర్ గంగరబోయిన రఘు 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను మంగళవారం అందజేశారు.

మహిళలకు భద్రత కల్పించాలి

నెల్లికుదురు: మహిళలకు భద్రత కల్పించి రక్షణ చర్యలు చేపట్టాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఇస్సపల్లి సైదులు డిమాండ్ చేశాడు. మంగళవారం మండల కేంద్రంలో సంతకాల సేకరణ చేపట్టారు.

నేత్రాల సేకరణ

మహబూబాబాద్ రూరల్: పట్టణానికి చెందిన చెర్వీరాల ఉదయలక్ష్మి మృతిచెందగా ఆమె నేత్రాలను కుటుంబ సభ్యుల సహకారంతో మంగళవారం లయన్స్ క్లబ్ బాధ్యులు సేకరించి హైదరాబాదులోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి పంపించారు.

ఓటు హక్కు కల్పించాలి

డోర్నకల్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని టీపీటీఎఫ్ జిల్లా నాయకులు బొల్లం శ్రీనివాస్, ఉప్పలయ్య కోరారు. మండలంలోని ముల్కలపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం సంఘం మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాదండ్ల సాయిబాబు, ప్రధాన కార్యదర్శిగా మాళోత్ పూలరాజును ఎన్నుకున్నారు.

రేపు భూ న్యాయ శిబిరం

పెద్దవంగర: మండలంలోని చిన్నవంగర గ్రామంలో ఈనెల 19న 'భూ న్యాయం శిబిరం' నిర్వహించనున్నట్లు లీఫ్స్ సంస్థ సలహాదారులు కరుణాకర్ దేశాయ్ మంగళవారం తెలిపారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

మహబూబాబాద్ రూరల్: హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో రెండు నెలల క్రితం అనారోగ్యంతో ఉన్న తనకు ఆపరేషన్ జరగడానికి సాయం చేసిన ఎమ్మెల్యే మురళీనాయక్‌కు 'మా' అధ్యక్షుడు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం కృతజ్ఞతలు తెలపారు. మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మంగళవారం సన్మానించాడు.

రక్తహీనతతో అనారోగ్య సమస్యలు

మరిపెడ రూరల్: రక్తహీనత కారణంగా పిల్లల్లో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వీరారం హైస్కూల్ హెచ్ఎం లక్ష్మినిర్మల అన్నారు. మండలంలోని వీరారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కిశోర బాలికల రక్తహీనతపై అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జానకి, కవిత, లక్ష్మి పాల్గొన్నారు.

వాటర్ కూలర్ బహూకరణ

తొర్రూరు రూరల్: మండలంలోని మడిపెల్లి ప్రభుత్వ పాఠశాలకు రావుల అనిల్‌రెడ్డి, అజిత్‌రెడ్డిలు తమ తండ్రి జనార్దన్‌రెడ్డి జ్ఞాపకార్థం సుమారు రూ. 20వేల విలువ చేసే వాటర్ కూలర్, సౌండ్ సిస్టమ్‌ను మంగళవారం అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ట్రాక్టర్

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో సోమవారం రాత్రి ట్రాక్టర్ ఢీకొని విద్యుత్ స్తంభం ధ్వంసమైంది. విద్యుత్ సరఫరా నిలిపి వేయడం ద్వారా ఎలాంటి ప్రమాదం జరగలేదని విద్యుత్ అధికారులు తెలిపారు.

ఉద్యమ దిక్సూచి శేఖర్

తొర్రూరు: విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన విద్యార్థి ఉద్యమ దిక్సూచి జలగం శేఖర్ అని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న కొనియాడారు. ఇటీవల మృతిచెందిన పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జలగం శేఖర్ సంతాప సభ మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించారు.

వేతనాలు చెల్లించాలి

గార్ల: గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రిలో సాయినాథ్ ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్ల 8నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కాంట్రాక్ట్ వర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీహెచ్‌సీ ఆస్పత్రిలో వారు మాట్లాడారు. పెండింగ్ వేతనాలు చెల్లించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా డీసీహెచ్ఎస్ బి.వెంకట్రాములు స్పందించి కాంట్రాక్ట్ వర్కర్ల పెండింగ్ వేతనాలు విడుదలయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

దంతాలపల్లి: చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో సూర్యాపేట్ రోడ్డులో నివాసం ఉంటున్న బోల్ల లక్ష్మయ్య(39)కు భార్య దేవమ్మ, కుమారులు మహేష్, అన్వేష్ ఉన్నారు. వీరు ఇంటి వద్దనే పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈక్రమంలో వీరి ఆర్థిక పరిస్థితి బాగా లేక మనస్తాపం చెందిన లక్ష్మయ్య శుక్రవారం గడ్డి మందు తాగాడు. కుటుంబ సభ్యులు మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు.

నివాళి

కురవి: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ తల్లి రిటైర్డ్ ఉపాధ్యాయురాలు నారాయణ భాగ్యమ్మ(80) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈమేరకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.